'మన'

# మంగలి చెప్పినకధ

'శివి'

కుర్చీలో కూచున్నాను గడ్డం చేయించుకుందామని- కూచోగానే నా మెడచుట్టూ ఉరితాడులాగా ఓ చిన్నతువ్వాలూ దానిమీద నా ఒళ్ళంతా కప్పేసేట్టు ఓ దుప్పటీఅంత తువ్వాలుకప్పి- "క్రాపుచెయ్యాలా?" అని మెల్లిగానే అడిగాడు- అయినప్పటికీ ఆ గొంతువింటే నాకెందుకో వణుకు పుట్టింది

మొన్ననే ఎవడో చేతగానివాడిచేత యింటిదగ్గర క్రాపుచేయించుకున్నాను- అందుకని గడ్డంచాలు అన్నాను జంకుస్తూ

మెల్లిగా ఓ గిన్నెడు సబ్బునురుగు ఓ ముళ్ళగుత్తిలాంటి బ్రష్‌తోటి గడ్డంనిండా చెవుల్దాకా కళ్ళూ ముక్కూ తప్ప తతిమా మొహమంతా రాసేసాడు- మెల్లిగా కత్తితీసుకొని గడ్డం చెయ్యడం మొదలు పెట్టాడు-

"మీరెప్పుడేనా రంగం వెళ్ళారండీ?" అన్నాడు కొంచెం నెమ్మదిగా-

"అబ్బే లేదు" అన్నాను నురుగులోంచి-

"నేనూ వెళ్ళలేదులెండి మా తమ్ముణ్ణి అక్కడికే పంపించానులెండి- మా తమ్ముడు తెలుసు కదండీ- నాకంటె కొంచంలావుగా ఎర్రగా ఉంటాడు- పనిమాత్రం బాగాచేసేవాడులెండి- కాదంటే కొంచెం తాగుడికి అలవాటు పడ్డాడు- ఏం నెప్పిగాఉందా ఇదిగో ఈమెడమీద వెంట్రుక తెగిందిలెండి .సరిగా గియ్యకపోతే అలాగే తెగుతుంది ..ఏమంత పెద్దనెప్పి?" తనఒళ్ళు కాకపోతే ఏదోఅన్నారుట!

మళ్ళీ మొదలెట్టాడు- "వాడు చిన్నప్పుడు బాగానే ఉండేది లెండిపాపం- కాని వాడికొకటే బుద్ధి. వాడికి బుద్ధిపుట్టిందా చక్కగా చేస్తాడు- లేకపోతే చచ్చినా కత్తిమీదచెయ్యియ్యడు ..కాని తాగితేనే పని చేసేవాడు- కొన్నాళ్ళు పోయాక పక్కగదిలోనే బుడ్డీ పెట్టుకుని ఒక్కొక్కళ్ళకే క్షవరంచేసేముందో చుక్క వేసి వచ్చేవాడు .అలా మొదలుపెట్టాక మా షాపుకి చాలామందిరావడం మొదలుపెట్టారు- ఎందుకంటే తాగిన నిషామీద బలేచక్కగా చేసేవాడుకదూ, అందుకని యిక్కడికొచ్చిన వాళ్ళంతా వాళ్ళవాళ్ళ స్నేహితులందర్నీ యిక్కడికి పంపించేవాళ్ళు; కొన్నాళ్లుషాపునిండా జనమే- ఒక్కొక్కప్పుడు యిక్కణ్ణించి మోడగన్ కేఫ్‌దాకా 'క్యూ' లాగ నుంచునేవారు. ఎందుకా అని ఆశ్చర్యపోయేవాణ్ని- యింకోవారం రోజుల్లో పోలీసులొచ్చి పన్నుచెల్లించకుండా కల్లమ్ముతున్నాడని తీసుకపోయారు. .తర్వాత ఎలాగో విడిపించుకొచ్చి రంగం పంపించేసాను" అన్నాడు కుర్చీని రెండోపక్కకి తిప్పుతూ- చెవి మండిపోతూందని చేత్తోచేద్దామనుకుంటే ఎక్కడకని పెట్టాడో చెయ్యి కదలకుండా గట్టిగా నొక్కాడు ..

"రెండు వారాలక్రితం ఓసారి చచ్చిపోయినాయనకి గడ్డంచెయ్యాలంటే వెళ్ళాను" అన్నాడు రెండోచెంప చెయ్యడం మొదలెట్టి "సామాన్యంగా చచ్చిపోయిన వాళ్ళకి ఐదూ పదీ యిస్తేనేగాని పనిచెయ్యడానికి ఏ మంగలి ఒప్పుకోడు లెండి.. సరేఅని వెళ్ళాను హైస్కూలు పక్క సందులోకి... వెళ్ళేసరికి ఆ యింటిదగ్గర ముసలాయనఉన్నాడు-చూడగానే 'మేడమీదగదిలో ఉన్నాడు వెళ్లు" అన్నాడు-

"పోయి ఎంతసేపయింది?" అంటే "వచ్చినరెండుమూడు గంటల్లోపుగా అవుతే క్షవరం చెయ్యడం చాలామంచిదని అంటుకని"

"ఓ. అరగంటవుతుంది త్వరగా చేసిరా" అన్నారు మెట్లు చూపెడుతూ. నే త్వరగా వెళ్ళి క్షవరం చేసి వచ్చేసాను. ఇంటికిరాగానే 'డబ్బెవరిస్తారు' అని అడిగాను. వాళ్ళ యిద్దరూ గారికి పంపించాలని 0 రూపాయలిచ్చారా అంటులోనే యివ్వాలి" అన్నాడు.

"అయిదు రూపాయలు" అన్నాడు.

'అయిదూ లెక్కపెట్టియిచ్చాడు. డబ్బుతీసుకు వచ్చేసాను'

ఆ తర్వాత రెండురోజులకి ఓ సంగతి తెల్సింది. ఆ గడ్డం చేసినమనిషి అసలు నే వెళ్ళదల్చుకున్న వాడు కాదని. అసలావీధిలో యిద్దరు చచ్చిపోయారుట. ఒకాయన రోగంతోటీ రెండోఆయన విషంపుచ్చుకునీ. ఒకయింట్లోవాళ్ళు నాకోసం రెండోయింట్లోవాళ్ళు డాక్టరుకోసం పంపించారుట. అయితే డాక్టరూ నేనూ యిద్దరం పొరపాటుచేసి ఓచోటికి వెళ్ళబోయి ఇంకోచోటకి వెళ్ళాం. డాక్టరుగారక్కడికి వెళ్ళేసరికి అంతకు ముందునుంచీ మందిచ్చిన డాక్టరు గారు ఆరోగి ఎలాగా చచ్చాడుగదా అని బయలుదేరుతున్నాడుట. యీ వెళ్ళినడాక్టరు ఆచచ్చిపోయిన వాడు విషంతాగినవాడేకదా అనుకొని ఎవరితోటీ ఏమీ మాట్లాడకుండా తను తెచ్చిన గొట్టమొకటి ఆచచ్చినవాడి పొట్టలోగుచ్చి అంతకుముందు డాక్టరిచ్చిన మందంతా బయటికి లాగేశాడు. యీలోపుగా నేను రోగంతో చచ్చినవాడనుకొని విషంపుచ్చుకున్న వాడికి గడ్డంచేసి వచ్చేశానన్న మాట. కాసేపటికల్లా వాడు అమాంతంగా లేచి కూచుని, 'ఇడ్లీసాంబారు' తెచ్చిపెట్టమన్నాట్ట. యీ యిద్దరు డాక్టర్లూ సంచులట్టుకుని ఆదేపరుగు తీసారుట. యింతకీ వాళ్ళిద్దరూ ఒకే వీధిలో చావటం వచ్చింది" అన్నాడు.

"అయితే నువ్వు క్షవరం చేసిన వాడేమయ్యాడు"

"ఏమవడమేమిటి? చచ్చాడు ..చస్తే ఏంలెండి రాజాలాంటి గడ్డంతో చచ్చాడు" ఒరేయ్ ఆ బ్రష్ తీసుకుని యీయనకి తుడిచెయ్" అన్నాడు నన్ను కుర్చీలోంచి లేపుతూ.

"బ్రతుకుతోటి పడేబాధ పడలేక మెల్లిగా బయట పడ్డాను.

(ఓ హెన్రీకి ఆధారంగా)


ఆనందవాణి

పోస్టుబాక్సు నెం 1583

2, తంబుచెట్టి వీధి, మదరాసు

★

(ప్రచురణ ప్రతి ఆదివారం)

సాలుచందా రు. 14/-

అర్ధసంవత్సర చందా రు. 7-8-0

(తపాలు వ్యయంతో సహా)

★

★ ఆరుసంవత్సరాలకంటే తక్కువ కాలానికి చందా అంగీకరింపబడదు

★ 'ఆనందవాణి' చందాదారులకు దీపావళి సంచిక ఉచితం



చందాదారులు

మీ చందా నెంబరు ప్రతిపత్రికలో ఉంటుంది. చందాదారు నంబరు తప్పక తెలుపకపోతే జవాబు ఆలస్యమవుతుంది. మనియార్డర్లు మేనేజరు, ఆనందవాణి ఆఫీసు, 12 తంబు చెట్టివీధి, జి. టి. మద్రాసు అని వ్రాయవలెను. వ్యక్తుల పేర పంపవద్దు.

—మేనేజరు